# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జనగామ

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023

JANAGAON

పేజీలు PAGES : 12







## జిల్లాలో వైభవంగా సద్దుల బతుకమ్మ

- ఊరూరా ఆడబిడ్డల సంబురం
- చెరువులు, బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం
- గౌరమ్మా.. మళ్లీ రావమ్మా.. అంటూ వీడ్కోలు

- లోపలి పేజీల్లో


జనగామలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# పూల వనం


చెన్నూరులో బతుకమ్మ వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి

సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. ఊరూరా ఆడబిడ్డల ఆటాపాటలతో పూల పండుగ వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో పేర్చి 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..', 'ఒక్కేసి పువ్వేసి చందమామ..' పాటలతో వీధులు, మైదానాలు హోరెత్తగా ఆ ప్రాంతమంతా పూలవనాన్ని తలపించింది. డీజేలో పాటలకు అనుగుణంగా యువతులు కోలాటాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి 'గౌరమ్మా.. వెళ్లి రావమ్మా..' అంటూ వీడ్కోలు పలికారు. ఆ తర్వాత ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని సత్తుపిండిని ఒకరికొకరు పంచుకున్నారు.

*- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22*



## విజయీభవ!

- నేడు విజయదశమి
- రామ్‌లీలా నిర్వహణకు ఏర్పాట్లు
- ముస్తాబైన ఆలయాలు








